## వివాహా వేడుకల్లో పాల్గొన్న వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు



యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
యాడికి మండలం రామరాజుపల్లి గ్రామములో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయములో నగరూరు రంగనాయకులు చెన్నమ్మల కుమారుడు నగరూరు భాస్కర్ వివాహం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి వైసీపీ యాడికి మండల కన్వీనర్, తూట్రాళ్లపల్లి గ్రామ సర్పంచ్ ఎం సంజీవ రాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో ఎస్ అశోక్, ఎస్ దేవేంద్ర, ఎం నాగేష్, బి రామాంజినేయులు, ఎం చిన్న రంగన్న , ఎస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో వీర్రాజు



యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని వేములపాడు నగరూరు పుప్పాల గ్రామ సచివాలయాలను గురువారం యాడికి ఎంపీడీవో వీర్రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాలలోని పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు

## వివాహానికి హాజరైన వద్ది రాజశేఖర్



యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని శ్రీ కోన రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు బిజెపి గోపాల్ కుమారుని వివాహము గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు యాడికి బీజేపీ మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మురళీకృష్ణ,నరసింహ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు యాడికి సిఐ ఈరన్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ తన సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని కుంట వీధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓగేటి శ్రీరంగను అరెస్టు చేసి అతని వద్ద నుండి పది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యాడికి మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## మట్కా బీటర్ అరెస్ట్

యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో మట్కా రాస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఈరన్న తెలిపారు. గురువారం యాడికి మండల కేంద్రంలో మట్కా రాస్తున్నారన్న సమాచారముతో తన సిబ్బందితో కలిసి కుంట వీదిలో పూల ఖాదర్ బాష మట్కా రాస్తుండగా అతనిని అదుపులోకి తీసుకొని 7,200 రూ-పాయల నగదు, మట్కాచీటిలు స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. యాడికి మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల గురించి గాని, గొడవల గురించి గాని, సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు గాని, యాడికి పోలీస్ వారికి గాని తెలియచేయాలని సీఐ తెలిపారు

## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ నిధులను వెంటనే విడుదల చేయాలి..




తాడిపత్రి, ఆగష్టు 21(అనంత ప్రభ)
తాడిపత్రి పట్టణంలో సేవ్ ఆర్డిటి అనే భారీ ర్యాలీ అశోక్ పిల్లర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం దగ్గరకు చేపట్టడం జరిగింది అనంతపురం జిల్లాలో విస్తృతంగా స్వచ్ఛందంగా కులమత రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తున్న ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఎ నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం జరిగింది. అందుకుగాను ఎఫ్ సి ఆర్ ఏ నిధులను వెంటనే విడుదల చేయాలని పునరుద్ధరించాలని తాడిపత్రి పట్టణంలోని గ్రామాల ప్రజలంతా భారీగా తరలివచ్చి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చుక్కలూరు గ్రామం సజ్జనదిన్నె గ్రామం ఆలూరు గ్రామం గుడిపాడు గ్రామం నుంచి ప్రజలు మరియు సీడీసీ మెంబర్లు మరియు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఆనంద్ సజ్జలదిన్నె మరియు మండల అధ్యక్షులు గడ్డం ఇసాక్, ప్రకాష్ చుక్కలూరు ఆదినారాయణ యువత పాల్గొనడం జరిగింది

## అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి



యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 అందజేయాలని సిఐటియు నాయకులు తెలిపారు. అఖిల భారత అంగన్ వాడి యూనియన్ దేశవ్యాప్తంగా ఆగస్టు 21 గురువారాన్ని బ్లాక్ డేగా నిర్వహించాలని నిర్ణయించిందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఆ మేరకు అంగన్వాడీ సిబ్బంది మరియు సిఐటియు నాయకులు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బ్లాక్ డేగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రెండు యాప్ లను కలిపి ఒకే యాప్ గా చేయాలని, ప్రభుత్వ పథకాలన్నీ అంగన్వాడీలకు అమలు చేయాలని, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే ఉచితంగా అమలు చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి మహాలక్ష్మి, సెక్టార్ లీడర్స్ జీనత్, రాజ్యలక్ష్మి, పా-ర్వతమ్మ, లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, శివకుమారి, అంగన్వాడి ఆయాలు సునీత, గంగా, సిఐటియు సీనియర్ నాయకులు బషీర్ అహమ్మద్, మాయకుంట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి



యాడికి, ఆగష్టు 21(అనంత ప్రభ)
ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని యాడికి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం యాడికి తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దారు ప్రతాప్ రెడ్డి, సి.ఎస్.డి.టి మల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని రేషన్ షాపు డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సక్రమంగా రేషన్ అందించాలని, తూకాల్లో తేడాలు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదే విదంగా 65 ఏళ్లు దాటిన లబ్ధిదారులకు రేషన్ వారి ఇంటి వద్దకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ పంపిణిలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశ-ములో రెవిన్యూ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం నందు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు వేలం నిర్వహించిన ఎండోమెంట్ అధికారులు



ఆత్మకూరు , ఆగష్టు 21(అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానము నందు గురువారం ఉదయం 11 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు గారి ఆధ్వర్యంలో తాడిపత్రి సమూహ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి సుబ్రహ్మణ్యం గారి పర్యవేక్షణలో దేవస్థానము ఆవరణములో పూజ సామగ్రి తదితరములు అమ్ముకొను హక్కు వేలము పాట నిర్వహించగా . గతములో పూజ సామగ్రి తదితరములు రూ.65000-00 రాగా ఈ సంవత్సరం రూ.95000-00 రామయ్య అను వారు దక్కించుకున్నారు . బేధం రూ.30000-00 అధికముగా వచ్చినది . అటులనే హెూమసామాగ్రి సరఫరా చేయుటకు గాను నిర్వహించిన వేలములో గత సంవత్సరం రూ.3,37,000-00 రాగా ఈ సంవత్సరం రూ.4,55,000-00 బి .ఆదినారాయణ చౌదరి అనువారు దక్కించుకున్నారు . గతము కంటే రూ.1,18,000-00 అధికముగా వచ్చినది . రెండు కలిపి గతములో కంటే రూ.1,48,000-00 ఎక్కువ ఆదాయం వచ్చినది . బహిరంగ వేలము ద్వారా వచ్చిన మొత్తమును రూ.5,50,000-00 బ్యాంక్ నందు దేవ-స్థానము ఖాతా నందు జమచేయడమైనది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు , ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు .

## బిఎస్ఎన్ఎల్ ట్రిబుల్ ప్లే ఎఫ్ టి టి హెచ్, ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ సద్వినియోగం చేసుకోండి




అనంత, ఆగష్టు 21(అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్లో కేబుల్ ఆపరేటర్ అనుసరించి భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ సరికొత్త ప్లాను ప్రారంభించింది కేవలం 400 రూపాయలకే ట్రిపుల్ ప్లే (ఎఫ్ టిటిహెచ్ ) ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ ప్రవేశ పెట్టింది. ఈ ప్లాన్ లో 20 మెగా బైట్స్ ఫర్ సెకండ్ వేగంతో అపరమిత ఇంటర్నెట్, అపరమిత వాయిస్ కాల్స్ మరియు 400 ఫ్రీ చానల్స్ తో పాటు దాదాపు అన్ని తెలుగు పే చానల్స్ లను (44 ఛానేలను) వీక్షించవచ్చు. అంతేకాకుండా ఈ ప్లాన్ లో 9 ఓటీటీలు కూడా ఉన్నాయి. లోకల్ కేబుల్ ఆపరేటర్లు బిఎస్ఎన్ఎల్ లో (టీ ఐ పి) గా నమోదు చేసుకుని ఇప్పటికే ఉన్న ఏపీఎస్ ఎఫ్ ఎల్ కస్టమర్లను బిఎస్ఎన్ఎల్ కి మార్చవచ్చు. మరియు కొత్త ఫైబర్ కనెక్షన్లను కూడా అందించవచ్చు. ఆసక్తిగల లోకల్ కేబుల్ ఆపరేటర్లు అనంతపురం ధర్మవరం పుట్టపర్తి హిందూపూర్ కదిరి గుంతకల్లు రాయదుర్గం మరియు తాడిపత్రి పట్టణాలలో తమకు సమీపంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ డివిజన్ కార్యాలయం లేదా అనంతపురంలో ఉన్న పిజిఎం కార్యాలయాన్ని సంప్రదించగలరు. కేబుల్ ఆపరేటర్ల సౌకర్యార్థం రేపటినుండి పైన తెలిపిన డివిజనల్ కార్యాలయాలలో (టీ ఐ పి/ ఎల్ సి ఓ మేళా నిర్వహించడం జరుగుతుంది. లోకల్ కేబుల్ ఆపరేటర్స్ సద్వినియోగం చేసుకోవలసిందిగా అనంతపురం ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ టెలికాం షేక్ ముజీబ్ పాషా ఒక ప్రకటన తెలిపారు.

## రేకల షెడ్డులో నడుపుతున్న జ్యోతి స్కూల్ ను వెంటనే అనుమతులు రద్దు చేయాలి



ఉరవకొండ, ఆగష్టు 21(అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కాసులకు కక్కుర్తి పడి రేకుల షెడ్డులో నడుపుతున్న పాఠశాలకు అనుమతులు రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశా-ారు.జిల్లా కార్యదర్శి సిద్దు మాట్లాడుతు ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అబాకస్ కోర్స్ తో నడుపుతున్న రేకుల షెడ్డులో జ్యోతి స్కూల్ కు అనుమతులు వెంటనే రద్దు చేయాలి.ఎటువంటి బిల్డింగ్ లేకుండా రేకుల షెడ్డులో నడుపుతున్న పాఠశాలకు రద్దు చేయాలి. అదేవిధంగా బిల్డింగ్ లేకుండా కేవలం రేకల షెడ్డులో పాఠశాలను నడుపుతున్న జ్యోతి స్కూల్ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అనుమతులు మంజూరు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే జ్యోతి స్కూల్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను విద్యాతీసుకోవాలని డిమాండ్ చేశారు. జ్యోతి నడుపుతున్న విద్యాసంస్థల పైన పాఠ్యపుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ ముట్టడిస్తాం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు నందు, ఉరవకొండ మండల నాయకులు త-రుణ్, తదితరులు పాల్గొన్నారు

## తిమ్మప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



కళ్యాణదుర్గం, ఆగష్టు 21(అనంత ప్రభ)
కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామంలో కొండపై వెలసిన శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ నాయకులతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. తిమ్మప్ప స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా వీ అదెప్ప, సభ్యులుగా కొలకనూరి సుధాకర్, కురుబ రామచంద్రప్ప, పంచాంగం మంజునాథ్, ముత్రాసి నాగమణి, కురుబ కొమురక్క, హరిజన ధనుంజయ, ఎక్స్ ఆఫీసీయో సభ్యులుగా పూజారి దొనప్ప ల చేత ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.. అక్కడే ముక్కన్న స్వామి ఆలయ గర్భగుడి నిర్మాణం చేయించాలని, ఎంపీ నిధులతో మంజూరైన కమ్యూనిటీ భవనం అసంపూర్తిగా ఆగిపోయిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణం పూర్తయ్యేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

## ఆకస్మికంగా గ్రామ సచివాలయాల తనిఖీ



కూడేరు, ఆగష్టు 21(అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని గ్రామసచివాలయం 1,2 లను అనంతపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారిని నాగశివలీల, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మీనుగా లలితమ్మ పాల్గొన్నారు. అనంతరం డిడిఓ మాట్లాడుతూ సర్వేలన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేయవలసినదిగా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా సచివాలయంలోని అధికారుల పనితీరును విధులను సమీక్షించించారు. మండల కేంద్రంలో గలమీ సేవ సెంటర్ ను పరిశీలించినారు.ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగలలితమ్మ,ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీఓ పోలేరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రై నిర్మాణాన్ని పైలట్ ప్రాజెక్టు గా పనులు చేపట్టుటకు గ్రామ వీధుల రోడ్ల పరిశీలన డ్వామా పిడి



కూడేరు, ఆగష్టు 21(అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అరవకూరు, ముద్దులాపురం గ్రామపంచాయతీలలో మ్యాజిక్, డ్రైన్ నిర్మాణమును పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టుటకు రోడ్లను పరిశీలించిన ఉపాధి హామీప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష,అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి.ఈ సందర్భంగా పిడి సలీం భాషా మాట్లాడుతూ మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం వలన కాలువలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఇంకిపోవును, మురికి నీటి సమస్యను తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవడమే కాకుండా క్రిమి కీటకాలు మరియు దోమల సమస్య ఉండదని అదేవిధంగా ఎటువంటి దుర్వాసన,వ్యాధుల సమస్య ఉ ండదని ఈ డ్రైన్ లలో నీరు ఇంకిపోవడం వలన భూగర్భజలాలను పెంపొందించుకోవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలే-రయ్య, ఈసీరాజేష్ టిఏలు కోమల,మంజునాథ్ సంబంధిత గ్రామపంచాయతీల క్షేత్ర సహాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా ఉట్ల పరుష వేడుకలు



ఉరవకొండ, ఆగష్టు 21(అనంత ప్రభ)
ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల గ్రామంలోని పెన్నా ఓబులేసు స్వామి దేవాలయం సమీపంలో గురువారం సాయంత్రం వైభవంగా ఉట్ల పరుష నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్న ఓబులేష్ కు ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉట్ల పరస తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకుని మొక్కుబడును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సాకే రమేష్ బాబు, మాజీ ఎంపీపీ సుంకరత్నమ్మ, సూరి, తల్లం శ్రీధర్, గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఒరిగిన కరెంటు స్తంభాలు



ఉరవకొండ, ఆగష్టు 21(అనంత ప్రభ)
కనేకల్ మండలం పరిధిలోని గరుడ చెడు, మీనా హళ్లి సమీపంలోని రోడ్డు ప్రక్కన రెండు కరెంట్ స్తంభాలు ఒరిగిపోయాయి. రోడ్డు పక్కనే కరెంట్ స్తంభాలు ఒరిగిపోవడంతో ఏ క్షణములోనైనా పడిపోతాయని ఆ రహదారి మీద తిరుగుతున్న ప్రయాణికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఒరిగిపోయిన కరెంటు స్తంభాలను సరి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది

## లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల నియామకమునకు దరఖాస్తు అందజేత



ఉరవకొండ, ఆగష్టు 21(అనంత ప్రభ)
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నోబలం లక్ష్మీనరసింహస్వామి ధర్మకర్త నియామకానికి రాయంపల్లి గ్రామానికి చెందిన రేగటి నాగరాజు గురువారం దరఖాస్తు ఫారం ను ఈవో సాకే రమేష్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసాపురం సర్పంచ్ సీతారాముడు, మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ చైర్మన్ మారెప్ప, టిడిపి నాయకులు గోవిందు, చాబాల ఎర్ర స్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

